https://srivaddipartipadmakar.org/





## శ్రీ ప్రణవ పీఠాధిపతి, త్రిభాషామహాసహస్రావధాని

## బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు

# శ్రీ సురభి స్తోత్రమ్

## శ్రీ మాత్రే నమః

సేకరణ: గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు శ్రీ శారదా పరమేశ్వరి దేవస్థానము, సంపత్ నగర్, గుంటూరు నందు ప్రవచించిన శ్రీ మద్దేవీ భాగవతము, నవమ స్కంధం, 49వ అధ్యాయం నుండి

పురందర ఉవాచ

నమో దేవ్యై మహా దేవ్యై సురభ్యైచ నమో నమః
గవాంబీజ స్వరూపాయై నమస్తే జగదంబికే ||
నమో రాధా ప్రియాయైచ పద్మాంశాయై నమో నమః
నమః కృష్ణ ప్రియాయై చ గవాం మాత్రే నమో నమః ||
కల్పవృక్ష స్వరూపాయై సర్వేషాం సతతం పరే
క్షీరదాయై ధనదాయై బుద్ధిదాయై నమో నమః ||
శుభదాయై సుభద్రాయై గోప్రదాయై నమో నమః
యశోదాయై కీర్తిదాయై ధర్మదాయై నమో నమః ||
స్తోత్ర శ్రవణ మాత్రేణ తుష్టా హృష్టా జగత్రప్రసూః
ఇదం స్తోత్రం మహాపుణ్యం భక్తి యుక్తశ్చ యః పఠేత్
సః గోమాన్ ధనవాంశ్చైవ కీర్తిమాన్ పుత్రవాన్ స్తథా ||
సస్నాతః సర్వతీర్థేషు సర్వ యజ్ఞేషు దీక్షితః
ఇహ లోకే సుఖం త్యుక్త్వా యాత్యంతే కృష్ణ మందిరే||
సుచిరం సవసే తత్ర కురుతే కృష్ణ సేవనం
నపునర్భవనం తత్ర బ్రహ్మపుత్రో భవేత్ తతః ||

|| ఇతి శ్రీ ఇంద్రకృత శ్రీ సురభీ స్తోత్ర సురభీమాతార్పణమస్తు||

https://www.youtube.com/watch?v=2Xs9VqOw294&t=1s





# శ్రీ సురభి స్తోత్రమ్ – ఫలశ్రుతి

- ✓ ఇంద్రుడంతటివాడు పాలసముద్రం నుంచి పుట్టిన కామధేనువుని భక్తితో చేసిన స్తోత్రం ఇది. ఈ స్తోత్రం వినగానే సమస్త లోకాలకు తల్లి అయిన ఆ గోమాత సంతోషించి ఇంద్రునికి ఒక వరం ఇచ్చింది.
- ✓ ఈ స్తోత్రం భక్తితో విన్నా, చదివినా వారింట్లో గోవులుంటాయి, గోసంపద, గోకటాక్షం పొంది ధనవంతులై, కీర్తివంతులై సంతానం కూడా కలుగుతుంది.
- ✓ ఈ స్తోత్రాన్ని ప్రొద్దుటి పూట స్నానం చేసే సమయంలో చదివితే, అసలు స్నానం చెయ్యకుండానే చదవమన్నారు, అలా చదివితే అన్ని తీర్థములలో స్నానం చేసినటువంటి ఫలితం పొందుతారు (గంగ, యమున, కృష్ణ, గోదావరి వంటి నదులలో స్నానం చేసిన మహాఫలితం పొందుతారు). సకల తీర్థయాత్రా స్నాన ఫలితం పొందుతారు.
- ✓ సమస్త యజ్ఞములను నిరంతరం దీక్షతో చేసినవారు పొందే ఫలితం పొందుతారు.
- ✓ ఈ లోకంలో సుఖములను అనుభవిస్తారు. శరీరం విడిచిపెట్టాక కృష్ణ మందిరమునకు వెళ్ళడమే కాక, పునర్జన్మ ఉండదు.
- ✓ బ్రహ్మ జ్ఞానం కలిగిన భగవత్ పుత్రుడై పుడతారు. అంటే నారదుని వంటి ఉన్నత స్థితిని పొందుతారు.

★★★★★సమస్త లోకాః సుఖినో భవంతు★★★★★